క్లుప్తంగా

కేతిరెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలి



ఏకపాదంపల్లిలో ప్రచారం చేస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి

తాడిమర్రి: ధర్మవరం వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఫ్యానుగుర్తు ఓటువేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి ఓటర్లను కోరారు. ఏకపాదంపల్లి, శివంపల్లి గ్రామాల్లో శుక్రవారం ఆయన ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు వైటీ చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జొల్లి రెడ్డి అశ్వర్థ తదితరులతో కలసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సింగిల్‌విండో మాజీ అధ్యక్షులు పారాళ్ల విజయభాస్కర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులు, సచివాలయాల మండల కన్వీనర్లు మల్లప్పగారి మాధవరెడ్డి, అల్లే సాయినాథ్‌రెడ్డి, నాయకులు విశ్వనాథ్, పోతలయ్య, ఆదెప్ప, తిమ్మారెడ్డి, జగదానందరెడ్డి, దామోదర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండల కేంద్రంలోని జామియా మసీదు వద్ద డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి ఆత్మీయ సమావేశం పాల్గొని మాట్లాడారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. కో ఆప్షన్ సభ్యులు బాబా ఫక్రొద్దీన్, ఇస్మాయిల్, హోటల్ మహబూషా, షబ్బీర్, షెక్షావలి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



టీడీపీ కుటుంబాలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఎస్ అఖిల్

కదిరి అర్బన్: చౌటతండాకు చెందిన 15 టీడీపీ కుటుంబాలు శుక్రవారం సర్పంచ్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలోఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ తనయుడు బీఎస్ అఖిల్ సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. జగనన్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో యుగంధర్‌నాయక్, భాస్కర్‌నాయక్, మధునాయన్, చిన్ననారాయణస్వామి నాయక్, శ్రీనివాసులునాయక్, రవీంద్రనాయక్, కృష్ణానాయక్, రమేష్‌నాయక్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసులునాయక్, ఎంపీటీసీ నరసింహులునాయక్, శ్రీరాములునాయక్, భీముడునాయక్ పాల్గొన్నారు.

జగన్‌కు మరోసారి అవకాశం ఇవ్వండి



ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కడపల మోహన్‌రెడ్డి

నల్లచెరువు: రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మరో అవకాశం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కడపల మోహన్‌రెడ్డి, బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బత్తల వెంకటరమణ ప్రజలను కోరారు. పి.కొత్తపల్లి, నల్లచెరువు పంచాయతీలో శుక్రవారం ఇంటింటా ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బీఎస్ మక్బూల్, బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బట్టి హైదర్‌వలీ, ఎంపీటీసీ మాధవిలత, సింగిల్ విండో అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, సేవాదల్ కార్యదర్శి రవికుమార్‌రెడ్డి, రమణారెడ్డి, వెంకట్‌రెడ్డి, హైటెక్ రమణా, రఫినాయక్, రత్నశేఖర్‌రెడ్డి, రమణారెడ్డి, రామాంజనేయులు, వనం గంగిరెడ్డి, వీరారెడ్డి, నాగముని, నజరుల్లా, బాలునాయక్, రమేష్‌నాయక్, కుళ్లాయిరెడ్డి, గోపాల్‌రెడ్డి, నారాయణప్ప, నరేష్, మధు, చెన్నకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథం.. కదిరి పురపాలకం

- రూ.234 కోట్లతో బైపాస్ రోడ్డు
- రూ.18 కోట్లతో ప్రభుత్వాస్పత్రి
- రూ.6 కోట్లతో రోడ్డు విస్తరణ
- రూ.కోట్లతో ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణం



కదిరిలో కొత్తగా ఏర్పాటు చేసిన రింగ్‌రోడ్



కదిరిలో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయ భవనం

కదిరి: కదిరి పురపాలక సంఘం అభివృద్ధి పథంలో పయనిస్తోంది. జగన్ సర్కార్ ప్రత్యేక చొరవతో రూ.కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. దీంతో ప్రజలు ప్రభుత్వ పనితీరుపై సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాడు- నేడు కింద ప్రభుత్వపాఠశాలలతోపాటు ప్రభుత్వాస్పత్రులను అధునాతనంగా తీర్చి దిద్దారు. రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడంతో పట్టణం రూపురేఖలు మారిపోయాయి. మున్సిపాలిటీ పరిధిలో దాదాపు 1.2 లక్షల మంది జనాభా ఉంది.

రోడ్డు విస్తరణ, బైపాస్ రోడ్డు నిర్మాణంతో ట్రాఫిక్ సమస్యకు చెక్

పట్టణంలోని ప్రధాన రోడ్డు దశాబ్దాల తరబడి విస్తరణకు నోచుకోకపోవడంతో నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తేది. తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగేవి. ఈక్రమంలో జరిగిన ప్రమాదాల్లో ముగ్గురు ప్రాణాలు కూడా కోల్పోయారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్డు విస్తరణపై దృష్టి సారించింది. పట్టణంలోని వేమారెడ్డి కూడలి నుంచి రాయలసీమ సర్కిల్ వరకూ రూ.6 కోట్లు వెచ్చింది రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసింది. దీంతో ప్రజలకు ట్రాఫిక్ సమస్య నుంచి పూర్తిగా విముక్తి లభించింది. ఇక భారీ వాహనాలు పట్టణంలోకి రావడం కూడా ట్రాఫిక సమస్యకు కారణమయ్యేది. ఈనేపథ్యంలో జగన్ ప్రభుత్వం రూ.234 కోట్లతో ప్రతిష్టాత్మకంగా బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తి చేసింది. ఇది అందుబాటులోకి వస్తే ట్రాఫిక్ సమస్యకు పూర్తి పరిష్కారం లభించినట్లే. హిందూపురం, పులివెందుల, మదనపల్లి, అనంతపురం వైపు నుంచే వాహనాలు పట్టణంలోకి రాకుండా బైపాస్‌లోనే వెళతాయి.

ఆధునికంగా ప్రభుత్వ కార్యాలయాలు..

శిథిలావస్థకు చేరిన మున్సిపల్, తహసీల్దార్, పోలీస్‌స్టేషన్ భవనాల స్థానంలో ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి నూతన భవనాలు నిర్మించింది. అలాగే వార్డు సచివాలయ భవనాలు, పట్టణానికి నలుదిక్కులా నాలుగు అర్బన్ హెల్త్ సెంటర్లు నిర్మించారు. రూ.18 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రి భవనం మెరుగులు దిద్దుకుంటోంది.

మోడల్‌గా వైఎస్సార్ నగర్

సైదాపురం సమీపంలో ఉన్న వైఎస్సార్ నగర్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దారు, రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలతోపాటు వైఎస్సార్ పార్కు ఏర్పాటు చేశారు. నాలుగు వార్డుల ప్రజలు పార్క్‌ను వినియోగించుకుంటున్నారు. ఇక పట్టణంలోని సుమారు 5 వేల మంది పేదలకు ఇంటి పట్టాలతో పాటు జగనన్న కాలనీల్లో ఇళ్లు కూడా మంజూరు చేశారు.

పేదల ప్రభుత్వమిది



ఈ ఐదేళ్లలో కదిరి మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి జరిగింది. ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణాలే కాదు. అనేక సంక్షేమ పథకాలతో జగనన్న పేదలకు అండగా నిలిచారు. వీధుల్లో సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మించారు. బైపాస్ రోడ్డు, రోడ్డు విస్తరణతో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించింది. జగనన్నకు ప్రజలంతా తోడుగా ఉంటారు.

–పూల జయమ్మ, కదిరి

జగన్ పాలనలో ఎంతో అభివృద్ధి



జగన్ పాలనలో కదిరి ఎంతో అభివృద్ధి చెందింది. గతంలో ఎన్నడూ కదిరికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు రాలేదు. ప్రభుత్వ పాఠశాలలు, అర్బన్ హెల్త్ సెంటర్లు నిర్మించారు. రూ.18 కోట్లతో ప్రభుత్వాస్పత్రి నిర్మాణం చేపట్టారు. చంద్రబాబు రింగ్‌రోడ్డు ఇస్తానని చెప్పి మోసగించాడు. ఈ ప్రభుత్వంలో పనులు కూడా పూర్తి కావొచ్చాయి. టీడీపీ హయాంలో ఆధిపత్య పోరుతో వచ్చిన నిధులు కూడా వాపసు వెళ్లాయి.

–గంగాధర్,కదిరి

తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి గెలుపు ఖాయం

కనగానపల్లి: వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మళ్లీ గెలుపొందడం ఖాయమని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తరఫున పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో మాజీ జెడ్పీటీసీ అంకె లక్ష్మన్న, సొసైటీ అధ్యక్షుడు భాస్కర్, డైరెక్టర్ ప్రభాకర్, యూత్ కన్వీనర్ అంకె అశోక్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు ఇంటింటా తిరుగుతూ బ్యాలెట్ నమూనా చూపిస్తూ వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మద్దెలచెరువు, భానుకోట, కొండపల్లి గ్రామాల్లో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రాప్తాడు ఎమ్మెల్యేగా ప్రకాష్‌రెడ్డిని, హిందూపురం ఎంపీగా బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అంకె గోపాల్, లక్ష్మీనారాయణ, కృష్ణారెడ్డి, రవి, శ్రీరాములు, నరేంద్ర, పోతలయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

చెన్నేకొత్తపల్లి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన పలువురు టీడీపీ నాయకులు శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. చెన్నేకొత్తపల్లి మండలం గంగినేపల్లి తండాకు చెందిన టీడీపీ నాయకులు శంకర్‌నాయక్, విక్రాంత్, సునీతబాయి, పుష్పబాయి, నీలాబాయి, కిరణ్‌నాయక్, విజయ్‌నాయక్, నీలేష్‌నాయక్, తదితరులు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతపురంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరుడు పార్టీ సీనియర్ నాయకుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో వీరంతా టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు.

వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టండి

- సీఎం వైఎస్ జగన్ హామీలన్నీ నెరవేర్చారు
- రామగిరి, కనగానపల్లిలో సోలార్‌ప్లాంట్ల ఏర్పాటుతో 7 వేల మందికి ఉపాధి
- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఎంపీ గోరంట్ల మాధవ్



రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి

రామగిరి: ఈ ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని మాదాపురం, నసనకోట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 30 ఏళ్లుగా పరిటాల కుటుంబం మంత్రులు, ఎమ్మెల్యేలుగా కొనసాగుతూ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. దోచుకుని, దాచుకోవడమే పనిగా పెట్టుకొన్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో మాత్రం గ్రామాల్లోకి వచ్చి మేం అధికారంలోకి వస్తే అది చేస్తాం.. ఇది చేస్తాం అంటూ ప్రజలను మభ్యపెడుతూ రెచ్చగొడుతున్నారన్నారు. గత టీడీపీ పాలనలో డ్వాక్రా, రైతుల రుణాలను మాఫీ చేస్తామని చెప్పి.. తీరా అధికారంలోకి రాగానే మోసం చేస్తున్నారని మండిపడ్డారు. అయితే గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను నెరవేర్చిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే ఎక్కడా లేనటువంటి వలంటర్ వ్యవస్థను తీసుకొచ్చి ఉదయాన్నే ఇంటి వద్దకే పింఛన్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కులం, మతం, ప్రాంతం, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. అధికారంలోకి వచ్చిన తరువాత మూడు సార్లు కృష్ణా జలాలతో పేరూరు డ్యాంను నింపినట్లు తెలిపారు. ఇప్పటికే రామగిరి, కనగానపల్లి మండలాల్లో సోలార్‌ప్లాంట్‌కు రైతులు భూములిచ్చారన్నారు. త్వరలోనే ఈ ప్రాంతాల్లో ప్లాంట్‌ను ఏర్పాటు చేసి 7000 మందికి ఉపాధి కల్పిస్తామని పేర్కొన్నారు. రామగిరి బంగారు గనులు తెరిపించేందుకు సన్నాహాలు పూర్తి అయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో మాయమాటలు చెప్పి ప్రజలను మరోసారి మోసగించేందుకు చంద్రబాబు సిద్ధగా ఉన్నారన్నారు. వీరి మాటలను నమ్మితే గతంలో ఎంత ఇబ్బందులు పడ్డామో గుర్తు చేసుకోవాలన్నారు. త్వరలోనే ఆత్మకూరు, కనగానపల్లి, రామగిరి మండలాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేవిదంగా చర్యలు చేపడు తున్నామని, పేరూరు డ్యాం కాలువప నులను త్వరితంగానే పూర్తిచేసి నసన కోట చెరువుకు కూడా నీరందిస్తామని స్పష్టం చేశారు. పిఆర్ కొట్టాల, గ్యాదికుంట రోడ్డు పనులను 30 ఏళ్లుగా పరిటాల కుటుంబం చేయకపోగా, ప్రస్తుతం కాంట్రాక్టర్ రాకుండా వారుపనులు చేయకుండా అడుకుంటున్నారన్నారు. అభివృద్ధిని అడ్డుకోవడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ఈ ఎన్నికల్లో మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం ఎంపీ గోరంట్ల మాదవ్ మాట్లాడుతూ.. వైఎస్సార్ సీపీ బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్రంలో మరోసారి వైఎస్సార్‌సీపీకి పట్టం కడదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మీనుగ నాగరాజు, జెడ్పీటీసీ నాగార్జున, మండల కన్వీనర్ కర్రా హనుమంత రెడ్డి, సర్పంచులు రాజేష్, సిద్ధన్న, చెన్నకేశవ రెడ్డి, నరేంద్ర, ఓబిరెడ్డి, నాయకులు గంగుల సుధీర్ రెడ్డి, నసనకోట ముత్యాలప్ప, నరసింహా రెడ్డి, వెంకటరెడ్డి, దాసరిమోహన్, రామాంజనేయులు, జనార్దన్‌తో, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే టీడీపీ దాడులు

- బీ.ఎస్.మక్బూల్ అహ్మద్



మాట్లాడుతున్న మక్బూల్ అహ్మద్

కదిరి టౌన్: ఓటమి భయంతోనే టీడీపీ నేతలు రాష్ట్రవ్యాప్తంగా దాడులకు తెగబడుతున్నారని వైఎస్సార్ సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్.మక్బూల్ అహ్మద్ విమర్శించారు. శుక్రవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కదిరిలో ఓటమి భయం పట్టుకున్న టీడీపీ గుండాలు తనకల్లు మండలంలో తమ ప్రచార వాహనాన్ని ధ్వంసం చేశారన్నారు. వాహనాన్ని ధ్వంసం చేసినంత మాత్రాన తమ గెలుపును ఆపలేరని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ రెండో సారి అధికారం చేపట్టబోతుందని అనేక సర్వేలు ఇప్పటికే తేల్చాయన్నారు. ఇది తెలుసుకున్న టీడీపీ దిక్కుతోచని స్థితిలో ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారన్నారు. అధికారం లేకుండానే ఇంత అరాచకం సృష్టిస్తున్న పచ్చమూక అధికారంలోకి వస్తే ఎలా వ్యవహరిస్తుందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. మహిళ అని కుడా చేడకుండా మాచర్ల ఎమ్మెల్యే సతీమణిపై రాళ్ల దాడి చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలన్నారు. సంక్షేమ పాలనకు రాక్షస పాలనకి తేడా తెలియని లోకేష్ బాబు ఏదేదో మాట్లాడుతున్నారు. పబ్లిసిటీ పిచ్చితో పుష్కరాల్లో 30 మందితో పాటు 19 మంది మహిళ కూలీను చంపిన చంద్రబాబు రాక్షస పాలన 2019లోనే అంతమైందన్నారు. జగనన్న నేతృత్వంలోని తమ ప్రభుత్వం పేదలకు డీబీటీ ద్వారా రూ.2.7 లక్షల కోట్లను బ్యాంకు ఖాతాల్లో జమ చేశారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగేందుకు మరోసారి జగనన్నను ఆశీర్వదించాలని కోరారు.

జోరుగా వైఎస్సార్‌సీపీ ప్రచారం

బత్తలపల్లి: బత్తలపల్లిలో ఎస్సీ కాలనీలో వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ ధర్మవరం టౌన్ అధ్యక్షుడు చౌడప్ప, మదీనా, జామీయా మసీదుల వద్ద మైనార్టీ నాయకులు, బత్తలపల్లి కూడలిలో వైఎస్సార్‌సీపీ నాయకులు కోటి సురేష్, కోటి నరేష్ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మల ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సొసైటీ డైరెక్టర్ ఈడిగ కాశప్ప, మాజీ జెడ్పీటీసీ సభ్యులు అక్కిం నరసింహులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు మాతంగి రామాంజనేయులు, కాటమయ్య, బడన్నపల్లి నరసింహులు, హరి, ముట్ట ఆంజి, రామాంజనేయులు, పోతలయ్య, మైనార్టీ నాయకులు బాబ్‌జాన్, దాదాఫీరా, షాషు, షేక్షావలి, జిక్రీయా, టైలర్ బాబా, యోగానంద ఆచారీ, భజన కాటమయ్య, వడ్డె ప్రసాద్, సంజీవరాయుడు, గవ్వల రమణ, రమేష్, చెడిపోతుల సోము, డీలర్ రవి, నరసింహులు, పామాల హరి, గుజ్జల అనిల్‌కుమార్, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

కేతిరెడ్డిని మరోసారి ఆశీర్వదించండి



ఫ్యాను గుర్తుకు ఓటేయాలని కోరుతున్న కేతిరెడ్డి సుప్రియ



ముదిగుబ్బలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఈవీఎం మిషన్‌పై ఓటెలా వేయాలో చెబుతున్న వడిత్యా శంకర్ నాయక్

ధర్మవరం రూరల్: ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి సుప్రియ ప్రజలను కోరారు. శుక్రవారం చిగిచెర్ల గ్రామంలో ఆమె ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమెకు గ్రామంలో అపూర్వ స్వాగతం లభించింది. ఫ్యాను గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ ఓబిరెడ్డి, సర్పంచ్ బాబయ్య, ఉప సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాసరెడ్డి, రామక్రిష్టారెడ్డి, నాయకులు రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ: మండల కేంద్రంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తరఫున వైఎస్సార్‌సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మసీదుల వద్ద వెళ్లి కేతిరెడ్డిని మరోసారి గెలిపించాలని ముస్లింలను అభ్యర్థించారు. అనంతరం ఎస్టీ కాలనీలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. నాయకులు చెన్నకేశవులు, చంద్రాయుడు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల మద్దతు వైఎస్సార్‌సీపీకే

ధర్మవరం రూరల్: గిరిజనుల మద్దతు వైఎస్సార్‌సీపీకే అని గిరిజన ప్రజా సమాఖ్య వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు వడిత్యా శంకర్ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం నేలకోట తండాలో ఆయన ఇంటింటా ప్రచారం చేపట్టారు. గ్రామంలో మహిళలతో కలిసి భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు పూజారి తిరుపాల్ నాయక్, సేవా నాయక్, మల్లికార్జున నాయక్, కుల్లాయప్ప నాయక్, వడిత్యా విక్రాంత్ నాయక్, హరి నాయక్, గ్రామ పెద్దలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి 40 కుటుంబాలు



ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరిన 40కుటుంబాలు



టీడీపీ కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి

ధర్మవరం: తాడిమర్రి మండలం దాడితోట, తురకవారి పల్లెకు చెందిన 40కుటుంబాలు బీజేపీనుండి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. శుక్రవారం స్థానిక కేతిరెడ్డి నివాసంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు రూపేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారందరికి కేతిరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అందరు కలసి సమిష్టిగా కృషి చేసి పార్టీ విజయంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. పార్టీలోకి చేరిన వారిలో రాముడు, తలారి ఓబిలేషు, పుట్లూరు శివయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌సర్పంచ్ హరినాథ్‌రెడ్డి, శేషం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

35 మంది టీడీపీ యువకులు వైఎస్సార్‌లో చేరిక

తాడిమర్రి: నార్శింపల్లికి చెందిన 35 మంది టీడీపీకి చెందిన యువకులు శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరారు. డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి స్వగృహంలో టీడీపీ కార్యకర్తలు మండల కీర్థ, గుజ్జల మారుతి, సిరియాల బాబా ఫక్రొద్దీన్, గోగుల అశోక్, బుడ్డన్నగారి గంగ, ప్రేమ్‌కుమార్, నవీన్, సాయి, భాస్కర్, ఆది, చిరంజీవి, పవన్, శివయ్య, కుంచపు సురేష్, కుంచపు వినోద్, ఎం.నల్లప్ప, నాగేష్, హరి, భూమే శ్రీరాములు, వెంకటరాముడు, శ్యామ్‌ప్రసాద్, మురళీ వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

కార్యక్రమంలో సర్పంచ్ నారాయణస్వామి, ముత్యాల శంకర్‌రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ అల్లే సాయినాథ్‌రెడ్డి, గుజ్జల నరింహుడు, రమేష్, పరమేష్, రామకృష్ణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరు



తనకల్లులో మాట్లాడుతున్న ఎంజీ రెడ్డి, ఎస్ఎండీ ఇస్మాయిల్



కే. బత్తలపల్లితండాలో ప్రచారం చేస్తున్న బీఎస్ దిల్షాద్ పర్వీన్

తనకల్లు: ఎన్ని కూటములొచ్చినా జగనన్న ప్రభంజనాన్ని ఎవ్వరూ ఆపలేరని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, ప్రముఖ పారిశ్రామికవేత్త, యువనేత ఎంజీ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ర్యాలీతో పాటు ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బీఎస్ మక్బూల్ అహ్మద్, బోయ శాంతమ్మను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మైనార్టీ నాయకులు సాదత్‌అలీఖాన్, ఎస్ఆర్ఐ జిలాన్‌బాషా, మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, ఏడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డి, మహిళా కన్వీనర్ విజయలక్ష్మీ, నాయకులు బైక్ భాస్కర్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, భక్తవత్సలరెడ్డి, సంజీవరెడ్డి, శ్రీకంఠారెడ్డి, లాయర్ ఫైజుల్లా, బీఎస్ తబ్రేజ్, బీఎస్ కలాం, వినోద్, సమరసింహారెడ్డి, మాధవ్‌రెడ్డి, శ్రీకంఠారెడ్డి, రామ్‌దేశాయ్, తబ్రేజ్, సర్వేశ్వరరెడ్డి, రెడ్డిశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులు, బీఎస్ కలాం, శంకర్‌రెడ్డి, అమాన్, చంద్ర, రఫీ, భాస్కర్‌రెడ్డి, నాగార్జున్‌రెడ్డి, జంగంరెడ్డి, చిదానందరెడ్డి, రమణారెడ్డి, హరనాథ్‌రెడ్డి, డీలర్ నరసింహులు, నరేంద, సూరి, వాల్మీకి సుధాకర్, లక్ష్మయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్: మా అన్న మక్బూల్ అహ్మద్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని కే. బత్తలపల్లితండా వాసులు ధీమావ్యక్తం చేశారు. కే. బత్తలపల్లితండాలో శుక్రవారం ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ సతీమణి దిల్షాద్ పర్వీన్ సీనియర్ నాయకులు టిపిఎం మైనోద్దీన్, ప్రభాకర్‌రెడ్డితో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మక్బూల్‌తోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని ఆమె కోరారు.

ఎన్పీకుంట: వంకమద్ది పంచాయతీలోని వివిధ గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత బాలక్రిష్ణనాయుడు మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేపట్టారు. 13న జరిగే ఎన్నికలలో రెండు ఓట్లు 'ఫ్యాన్' గుర్తుకు వేసి కదిరి ఎమ్మెల్యే గా బీ.ఎస్.మక్బూల్‌అహ్మద్, హిందూపురం ఎంపీగా బోయ శాంతమ్మలను అత్యధిక మెజారిటీతో గెలిపంచుకోవాలని ఓటర్లను అభ్యర్థించారు. ఉపసర్పంచులు గంగిశెట్టి, సామిరెడ్డి, నాయకులు రామచంద్ర, గంగయ్య, రఘు, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మెన్ రాఘవయ్య, మాజి ఎంపీపీ సోమిరెడ్డి, మాజీఎంపీటీసీ గంగిరెడ్డి, స్కూల్ కమిటీ చైర్మెన్ భాస్కర్, బాబు, నరసింహులునాయుడు, శేఖర్‌నాయుడు, రామాంజులునాయుడు, కిష్టా, రెడ్డప్ప, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్: వీవర్స్ కాలనీ, వికలాంగుల కాలనీ, ఆమీన్‌నగర్‌లో వైఎస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం ప్రచారం చేపట్టారు. కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. నాయకులు వేమల ఫయాజ్, కొమ్ము విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.